తెలంగాణ
# ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు

www.telanganaprajavaradhi.com  తెలుగు దినపత్రిక





హైదరాబాద్  ఆదివారం  03 - 05 - 2026  ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి  పేజిలు : 2




- ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి
- మిల్లర్లు కొర్రీలు పెట్టకుండా ధాన్యం దించుకోవాలి
- భువనగిరి ఎంపీ చామల, ప్రభుత్వ విప్ బీర్ల

# రైతులను ఇబ్బంది పెట్టొద్దు

**ప్రజావారధి/ఆలేరు**

ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు. ఆలేరు వ్యవసాయ మార్కెట్‌లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం వారు సందర్శించి రైతులతో మాట్లాడారు. అనంతరం పట్టణంలోని మల్లిఖార్జున రైస్ మిల్లును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు పేరుకపోకుండా తూకాలు వెంటవెంటనే వేయాలని అధికారులను ఆదేశించారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, తూకాల సందర్భంగా హమాలీలు కూడా రైతులను ఇబ్బందులు పెట్టవద్దని సూచించారు. లారీల సమస్య లేకుండా కేంద్రాలకు లారీలు పంపాలని, తూకాలు వేసిన బస్తాలను కేటాయించిన ఆయా మిల్లులకు తరలించాలని, మిల్లర్లు బస్తాలు దించుకోవడంలో, వెయిట్ లాస్ పేరుతో కొర్రీలు పెట్టవద్దన్నారు. ధాన్యం కొనుగోలు పూర్తయ్యేంత వరకు అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లతో సమన్వయం చేసుకుని ధాన్యం కొనుగోలును పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ అనురాగ్ జయంతి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎజాస్, మాజీ ఎంపీపీ అశోక్, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్, కౌన్సిలర్లు జూకంటి సంపత్, పస్తం ఆంజనేయులు, నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్, ముదిగొండ శ్రీకాంత్, ఆలేటి అనిల్ వారి వెంట ఉన్నారు.





తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక
ఆదివారం
జనరల్ న్యూస్
03 - 05 - 2026





# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో గడ్డివాములు దగ్ధం

ప్రజావారధి/ఆలేరు

ఆలేరు మండలం శర్బనాపురం గ్రామానికి చెందిన బద్దం ముత్తిరెడ్డి వ్యవసాయ బావి దగ్గర విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో 300 గడ్డి కట్టలు కాలిపోయాయి. మంటలు వ్యాపించి పక్కనే ఉన్న మరో రైతు గాదపాక కృష్ణకు చెందిన 50 గడ్డిమోపు కట్టలు కూడా కాలిపోయాయి. మంటలు అంటుకుని గడ్డి కట్టలు కాలిపోతుండటాన్ని గమనించిన రైతులు దగ్గరలో ఉన్న బోరు ద్వారా మంటలు చల్లార్చారు. ప్రమాదంలో మామిడి, చింత చెట్లకు కూడా మంటలు వ్యాపించి అంటుకుని అవి కాలిపోయాయి. ప్రమాదంతో సుమారు రూ.30 వేలకు పైగా ఆస్తి నష్టం జరిగిందని బాధిత రైతులు తెలిపారు. కిందుగా వేళాడుతున్న కరెంట్ తీగలతో ఈ ప్రమాదం జరిగిందని, లూజు వైర్లను విద్యుత్ అధికారులు సరి చేయాలని రైతులు డిమాండ్ చేశారు. తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతులు కోరారు.